TELTEL/2023/87917

జనంవెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 1 మంగళవారం 18 - 03 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజిలు : 8 వెల : 6/-

42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం

జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 17:- తెలంగాణ శాసనసభ కీలక బిల్లులను ఇవాళ(17 మార్చి 2025) ఆమోదించింది. అన్నింటిలో ముఖ్యమైంది బీసీ రిజర్వేషన్ బిల్లు. దీంతో ఇప్పుడు ఈ బిల్లును కేంద్రానికి పంపించనున్నారు. అక్కడ ఆమోదం కోసం పార్టీలన్నీ ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వం కోరింది. దీనికి బీఆర్ఎస్ ఓకే చెప్పింది.ఎప్పటి నుంచే పెద్ద చర్చకు దారి తీసిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు సభ ముందుకు ప్రభుత్వం ఇవాళ (17 మార్చి 2025) తీసుకొచ్చింది. తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ పెడితే... ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశ పెట్టారు. బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఇదో చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించే ఉద్దేశంతో పక్కా లెక్కలతో సభ ముందుకు బిల్లు తీసుకొచ్చామని వివరించారు. అన్ని పార్టీలు దీన్ని ఉద్దేశాన్ని గ్రహించి బిల్లుకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే బాధ్యత అన్ని పార్టీలు తీసుకోవాలని సూచించారు. దీన్నో రాజకీయ ఎత్తుగడగా ప్రభుత్వం చూడొద్దని సూచించారు. తమిళనాడు స్ఫూర్తితో పార్టీలను ప్రభుత్వం ముందుండి నడిపించాలని అన్నారు. శాసనసభలో ప్రవేశ పెట్టిన బీసీ బిల్లుపై మాజీ మంత్రి హరీష్ రావు కూడా మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బీసీ బిల్లును బీఆర్ఎస్ పార్టీ పక్షాన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్టు తెలిపారు. చట్టం వచ్చే వరకు అన్ని విధాలుగా మద్దతు ఉంటుందని తేల్చి చెప్పారు. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చినప్పుడే ఆ వర్గాలు నిజంగా హ్యాపీగా ఫీల్ అవుతాయన్నారు. స్థానిక సంస్థల్లో, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 42 శాతం రిజర్వేషన్ ఫలితాలు అందినప్పుడు సంతోషపడతాయని అభిప్రాయపడ్డారు. ఆ ఫలితాలు వారికి అందాలని ఆకాంక్షించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌లో డైరెక్టర్లలో బీసీలకు 50%రిజర్వేషన్ తెచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ కృషి చేసిందన్నారు. మొట్టమొదటిసారి దేశంలో ఎక్కడాలేని విధంగా గౌడన్నల కోసం మద్యం షాపుల్లో రిజర్వేషన్ తెచ్చింది గుర్తు చేశారు. రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేయడంతోపాటు పార్లమెంటులో పోరాటానికి కూడా బీఆర్ఎస్ పార్టీ కలిసి వస్తుందని హరీష్ ప్రకటించారు. ఈ బిల్లు పాస్ కావాలంటే ప్రతిపక్షంలో 100 మంది ఎంపీలు ఉన్నారని.. దీనిపై రాహుల్ గాంధీ గట్టిగా పూనుకంటే బిల్లు మద్దతు పొందుతుందన్నారు. మంగళవారం ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో మూడు అంశాలను చేర్చాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున హరీష్‌రావు సూచించారు. బీసీలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే నిజమైన

ప్రేముంటే భేషజాలకు పోకుండా ప్రభుత్వం వాటిని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మొదటి డిమాండ్ చేశారు. బిల్లులో ఈ అంశం చేర్చడానికి ఢిల్లీ పర్మిషన్ అవసరం లేదన్నారు. ప్రభుత్వం అనుకుంటే మంగళవారం నుంచే రాష్ట్రంలో బీసీలకు 42% కాంట్రాక్టు పనుల్లో అవకాశం లభిస్తుందన్నారు. బీసీలకు సబ్ ప్లాన్ అమలు చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని క్యారీ ఫార్వర్డ్ విధానంలో అమలు చేయాలని హితవుపలికారు హరీష్. క్యారీ ఫార్వర్డ్ విధానంలో కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేశారని గుర్తు చేశారు. బీసీ బిల్లు ఆమోదం కోసం ఢిల్లీకి సైతం వచ్చి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఆమోదం విషయం పార్లమెంట్ చేతిలో ఉంది కాబట్టి భేషజాలకు పోకుండా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో బీసీ సబ్ ప్లాన్ చేర్చాలని సూచించారు. బడ్జెట్లో 20,000 కోట్ల రూపాయలు నిధులు పెట్టాలన్నారు.

ప్రజావాణికి 64 ఫిర్యాదులు

జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 17: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 64 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ సంకేత్, జెడ్పీ సీఈవో సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పర్యాటక అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత స్థానం కల్పిస్తాం:మంత్రి జూపల్లీ కృష్ణారావు

శ్రీరాం సాగర్ బ్యాక్ వాటర్ లో పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తాం

జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 17: తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎకో టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు ఉన్నాయని, పర్యాటక అభివృద్ధిలో అన్ని జిల్లాలకు సముచిత ప్రాధన్యత కల్పిస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సోమవారం శాసన సభలో శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో పర్యాటక అభివృద్ధి పై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి సమాధానం ఇచ్చారు. ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ లో పర్యావరణ (ఎకో) పర్యాటక అభివృద్ధిలో భాగంగా ఉమ్మెడ గ్రామ సమీపంలోని 1.20 ఎకరాల భూమిని, అదేవిధంగా జలాల్ పూర్ గ్రామ పరిధిలోని 3 ఎకరాల భూమిని ప్రభుత్వం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థకు అప్పగించిందని పేర్కొన్నారు. తదుపరి పనులను తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చేపట్టనుందని మంత్రి వెల్లడించారు.

పోచారం రిజర్వాయర్, నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేస్తాం

శాసన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు

జనం వెలుగు, నిజామాబాద్, మార్చి 17:- నాగిరెడ్డి పేట మండలంలోని పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసి, ప్రోత్సహించడానికి ప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? లింగంపేట గ్రామంలోని ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావిని పునరుద్ధరించి పరిరక్షించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బదులిచ్చారు. పోచారం రిజర్వాయర్ ను ఎకో టూరిజం, వాటర్ బేస్డ్ రిక్రియేషన్ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రాచీన దిగుడు మెట్ల నాగన్న బావి అభివృద్ధి ప్రతిపాదిన ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెప్పారు. పోచారం రిజర్వాయర్, నాగన్న బావి అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, పోచారంలో రవాణ, బోటింగ్, పార్కింగ్, ట్రెక్కింగ్, చిన్న పిల్లల కోసం ఆటలు, నాగన్న బావి వద్ద ఫుడ్ కోర్టు, లైటింగ్, సీలింగ్ ఏర్పాటు, తదితర అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని వివరించారు.

స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడింది : మంత్రి సీతక్క

హైదరాబాద్ మార్చి 17 : పిల్లలకు పౌష్టికాహారం అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి సీతక్క తెలిపారు. విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఆమె శాసన సభలో మాట్లాడుతూ.. విద్యార్థుల కాస్మొటిక్ ఛార్జీలు కూడా 212 శాతం పెంచామని చెప్పారు. కల్తీ ఆహారం వంటి ఘటనలపై వెంటనే చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. మహిళా ఐఎఎస్ అధికారులు నైట్ హాల్ట్ చేయాలని చెప్పామని, వివిధ హోదాల్లోని రాజకీయ నాయకులు కూడా నైట్ హాల్ట్ చేస్తున్నారని వెల్లడించారు. ఎనిమిదో తరగతి వరకు అందించే స్కాలర్ షిప్ లను 2022లో కేంద్రం నిలిపివేసిందని మండిపడ్డారు. కేంద్రం డైట్ ఛార్జీలు, స్కాలర్ షిప్ ల నిలిపివేతతో రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడిందని సీతక్క పేర్కొన్నారు.

కేటీఆర్, హరీష్‌లతో తీన్మార్ మల్లన్న భేటీ

జనం వెలుగు, హైదరాబాద్, మార్చి 17:- కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు హరీష్, కేటీఆర్‌లతో సమావేశం అయ్యారు. బీసీ బిల్లు అంశంపై చర్చించినట్లుగా తెల్సోతంది. బీసీ బిల్లు పై పోరాటం చేయాలని, బీసీలకు న్యాయం జరిగే విధంగా కొట్లాడాలని మల్లన్న కోరినట్లుగా తెలుస్తోంది. బీసీ కులగణన తప్పుల తడక అని ఆరోపించడమే కాకుండా ఆ నివేదికను చించేయడంతో మల్లన్నను కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో ఆయన కేటీఆర్, హరీష్ లతో చర్చలు జరపడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేసేవారు. ఓ సందర్భంగా కేటీఆర్ కుటుంబసభ్యులపై కూడా వ్యాఖ్యలు చేయడంతో ఆయనపై కేసులు పెట్టారు. బీఆర్ఎస్ హయాంలో ఆయనకు చెందిన క్యూ న్యూస్ ఆఫీసులపై చాలా సార్లు దాడులు జరిగాయి. పలు మార్లు జైలుకు వెళ్లారు. అయితే ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ విపక్షంలో ఉండటం బీసీ బిల్లు కోసం ఆ పార్టీతో కలిసి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశ పెట్టారు . ఈ బిల్లుకు బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది. అయితే చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమల్లోకి వచ్చినప్పుడు సంతోషిస్తామనని ఆ పార్టీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఇప్పుడు బిల్లు ఆమోదం తర్వాత కేంద్రానికి పంపుతారు. కేంద్రం దాన్ని ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో చేర్చాల్సి ఉటుంది. అలా చేయాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి. ఈ రిజర్వేషన్ల పెంపుతో యాభై శాతం రిజర్వేషన్లు దాటిపోతాయి. అందుకే దీనికి చట్టబద్ధత కల్పించడం కేంద్రం చేతుల్లో ఉంటుంది. బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా ధర్నా చేయాలని తీన్మార్ మల్లన్న కూడా భావిస్తున్నారు. బీసీ సంఘాలతో కలిసి ఆయన ధర్నా చేయనున్నారు. తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ ను కోరుతున్నారు. కోటీఆర్, హరీష్ రావులు ఈ

అంశంపై తీన్మార్ మల్లన్నకు ఇంకా ఏమీ చెప్పలేదని తెలుస్తోంది .తీన్మార్ మల్లన్న బీసీల మద్దతుగా తాను ముఖ్యమంత్రి అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేయడంతో ఆయన ఏ రాజకీయ పార్టీలో చేరుతారా అన్న చర్చ జరుగుతోంది. అయితే తాను ఏ రాజకీయ పార్టీలో చేరుతానన్నది ఆయన చెప్పలేదు. ఆయన సొంత పార్టీ పెట్టుకునే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఈ క్రమంలో ఆయన ధర్నాకు మద్దతు బీఆర్ఎస్ ఇస్తుందా లేదా అన్నది సందేహంగా మారింది.

సీఎం సాబ్ జరా దేఖో!

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది జర్నలిస్టులే

కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేసింది జర్నలిస్టులే

24 ఐ 7 సమాజం కోసం పాటుపడేవారు జర్నలిస్టులే

జర్నలిస్టులు లేని సమాజాన్ని ఊహించుకోగలమా?

జనం వెలుగు, నిజామాబాద్:- అక్షర సమరంలో నిజాయితీ... వృత్తి పట్ల నిబద్ధత.. నమ్మిన సిద్ధాంతం పట్ల విధేయతకు చిరునామా మా జర్నలిస్టులే అక్షరాన్ని రగిలిస్తే మరో ప్రపంచమై ప్రజ్వలిస్తుంది. ప్రజలకు అనునిత్యం అండగా ఉంటూ, సమస్యలపై అక్రమాలపై అలుపు లేని పోరాటం చేస్తున్న జర్నలిస్టుల పరిస్థితి ఆగమ్య గోచారంగా ఉంది. నిజం, నిష్పక్షి కత, కచ్చితత్వం,జవాబుదారితనం, న్యాయబద్ధత, నైతికత,ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి మూల సూత్రాలకు మీడియా కట్టుబడి ఉంది. సమాజంలో జరుగుతున్న సంఘటనలు మాత్రమే ప్రజలకు చూపిస్తూ, రాజ్యాంగంలోని 19వ అధికరణం ఇస్తున్న భావ ప్రకటన స్వేచ్ఛను సద్వినియోగపరుచుకుంటు, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా, ప్రజాస్వామ్యంలో మూల స్తంభంగా పత్రికలు, జర్నలిస్టులు పోషిస్తున్న పాత్ర ఆవిష్మరణీయమని, బావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకునే కుట్ర లో భాగంగానే పథకం ప్రకారం జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి.

కలమే ఆయుధం పోరాటమే బలం

వార్తలు రాసేది రాజకీయ నాయకుల, ప్రజల కోసమే కదా! మరి రాజకీయ నాయకులు అధికారంలోకి రాకముందు ఒక్క మాట,అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులను ఎందుకు మర్చిపోతున్నారు.ఎందుకు చిన్నచూపు చూస్తున్నారు.ఎందుకంటే ఐకమత్య లోపం. మరి ఇలాగే కొనసాగితే ప్రశ్నించే వారే లేకుండా పోతారు. జర్నలిస్టులు పడే కష్టాలను ఎవరు గుర్తించారు. ఒక్కసారి జర్నలిస్టుల ఇంట్లోకి వచ్చి చూడండి.వాళ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో మీకు ఎవరికీ తెలియదు. ప్రభుత్వానికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరినప్పటికీ కూడా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. అద్దే ఇంట్లో ఉంటూ దుర్భరమైన జీవితాలను కొనసాగిస్తున్న జర్నలిస్టులు ఎందరో ఉన్నారు.కనీసం హెల్త్ కార్డులు కూడా నోచుకోవడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వాలు మారినా, క్యాలెండర్లు మారినా జర్నలిస్టుల జీవన స్థితి గతులు మాత్రం మారడం లేదు. ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఏమిటనేది మీకు తెలుసు. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, అత్యధిక మంది జర్నలిస్టులు నేటికి కిరాయి ఇళ్లలోని జీవనం సాగిస్తున్న విషయం విధితమే.అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని గతంలోను పలుమార్లు మిమ్మల్ని కోరారు. ఇప్పటికైనా మీరు వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రం లోని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరుతున్నాము. ఎళ్ల తరబడి ఇదే వృత్తిలో చాలీచాలని వేతనాలతో బ్రతుకు సాగిస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందులో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాం. అదేవిధంగా జిల్లాలో 24ఐ7 ఫీల్డ్ లో పనిచేసే నిజమైన జర్నలిస్టులు అందరికి కూడా అక్రిడిటేషన్ కార్డుతో పాటు, హెల్త్ కార్డులను అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.జిల్లాలో అర్హులుగా ఉండి ఇండ్ల స్థలాలకు నోచుకోని మిగిలిన జర్నలిస్టులకు కూడా ఇంటి పట్టాలు ఇవ్వాలి. ఈ విషయంలో మీరు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తూ..

తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం Reg. 288 / 2020 TJSS TELANGANA JOURNALIST SANKSHEMA SANGHAM